## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన




యాడికి, జూలై 24 (అనంత ప్రభ)

యాడికి మండలము రాయల చెరువు లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో బెంగళూరు శంకర కంటి ఆసుపత్రి వారి సహకారంతో రాయల చెరువు లయన్స్ క్లబ్ నందు ఉచిత కంటి మెగా వైద్య శిబిరం గురువారం నిర్వహించారు. ఈ సందర్బంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ శెట్టి మాట్లాడుతూ ఈ మెగా వైద్య శిబిరానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి 90 మంది దాకా రావడం వారిలో 30 మంది కంటి సమస్యల వలన వారిని కంటి ఆపరేషన్ కు ఎంపిక చేయడము జరిగిందని, వారిని ఉచితంగా బస్సులో బెంగళూరుకు తీసుకువెళ్లి ఆపరేషన్లు చేయించి తిరిగి వారి గమ్యస్థానాలకు చేర్చడం జరుగుతుందని, ఈ శిబిరం నందు సేవలు వినియోగించుకున్న వారు మరి కొంతమందికి తెలియజేసి వారికి కూడా ఈ సేవలు అందేలా చూడాలని తెలిపారు. అదేవిధంగా ఈ శిబిరానికి వచ్చిన వారికి నాగేంద్ర హెూటల్ వారు భోజన వసతి కూడా కల్పించారు. శంకర కంటి ఆసుపత్రి వారి వైద్య బృందం డాక్టర్ సంయుక్త, డాక్టర్ అభినయ ఇరువురికి ధన్యవాదములు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ రామనాథ్ , ట్రెజరర్ అల్లా బకాష్ , రవిప్రసాద్, సత్యనారాయణ, జయరామిరెడ్డి , ఇస్మాయిల్, శేషానందరెడ్డి, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## కొట్టాలపల్లి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు



యాడికి, జూలై 24 (అనంత ప్రభ)

యాడికి మండలం కొట్టాలపల్లి గ్రామములో గురువారము టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, కొట్టాలపల్లి గ్రామ టిడిపి నాయకులు కలిసి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా టిడిపి నాయకులు గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో తాడిపత్రి శాసనసభ్యులు జెసి అస్మిత్ రెడ్డి సహకారంతో నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని ప్రజలకు వివరించారు. స్థానిక సమస్యలను తెలియజేస్తే ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నరసింహచౌదరి, కోడూరు నీలకంఠారెడ్డి, రాజా, రామాంజనేయులు, గంగరాజు, రఘురాముడు, వెంకటేశు, చందు, బాలు తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## వీరారెడ్డిపల్లి గ్రామంలో శ్రీ చౌడేశ్వరి మాతకు ప్రత్యేక పూజలు



యాడికి, జూలై 24 (అనంత ప్రభ)

యాడికి మండల పరిధిలోని వీరారెడ్డి పల్లి గ్రామంలో కొలువైన శ్రీ చౌడేశ్వరి దేవి జయంతి వేడుకలను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. శ్రీ చౌడేశ్వరి అమ్మవారికి ఆలయ అర్చకులు భక్తుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారిని కీర్తిస్తూ అమ్మవారి భక్తి గీతాలు ఖడ్గ పద్యాలతో ఆలయ ప్రాంగణం మారు మ్రోగింది. ప్రత్యేక పూజాది కార్యక్రమాల అనంతరం ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## యాడికి లో ఘనంగా శ్రీ చౌడేశ్వరి దేవి జయంతి వేడుకలు



యాడికి, జూలై 24 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని సంత మార్కెట్ మరియు కోన రోడ్డు నందు గల శ్రీ చౌడేశ్వరి దేవాలయాలలో గురువారం శ్రీ చౌడేశ్వరి దేవి జయంతి వేడుకలను తొగటవీర క్షత్రియులు మరియు పుర ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయాలలో శ్రీ చౌడేశ్వరి దేవికి వేకువ జాముననే ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు కుంకుమార్చన మహా మంగళహారతి వివిధ రకాల పూలతో పూజలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి జయంతి సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఆలయ నిర్వాహకులు ఆలయాన్ని పూలమాలలు, విద్యుత్ దీపాలతో అలంకరించారు. ప్రత్యేక పూజాది కార్యక్రమాల అనంతరం ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అమ్మవారిని దర్శించుకున్న వారిలో టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు దంపతులు, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, తదితరులతో పాటు పలువురు అమ్మవారిని దర్శించుకున్నారు. సాయంత్రం ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని పురవీధుల గుండా మంగళ వాయిద్యాల నడుమ ఊరేగించారు.

## రైలు కిందపడి వ్యక్తి మృతి

ధర్మవరం, జూలై 24 (అనంత ప్రభ)

ధర్మవరం పట్టణంలోని మారుతీ నగర్ కు చెందిన మంచి రెడ్డి రామ్మోహన్ రెడ్డి (45) రైలు కింద పడి మృతి చెందాడు.రైల్వే పోలీసులు మాట్లాడుతూ, మృతుడు టెక్నికల్ అసిస్టెంట్ గా పని చేస్తున్నాడని తెలిపారు.మరిన్ని వివరాలు తెలియాల్సి ఉందని తెలిపారు. అనంతరం మృతదేహాన్ని ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అందజేశారు. తదుపరి హిందూపురం జిఆర్పి రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు

## జయపురం ఆర్డిటి స్కూల్ నందు మహిళలచే పోస్ట్ కార్డులు ఉద్యమం



కూడేరు, జూలై 24 (అనంత ప్రభ)

కూడేరు మండల పరిధిలోని ఆర్డిటి స్కూల్ నందు గురువారం రోజున ఆర్డిటి పరిరక్షణ సమితి జేఏసీ ఆధ్వర్యంలో "ఆర్డిటిని కాపాడుకుందాం" నినాదంతో అడ్వకేట్ ప్రతాప్ రెడ్డి జిల్లా మొత్తం 1 లక్ష కార్డుల ను ప్రతి మండలం నుండి 1600 కార్డులను వ్రాయాలనే లక్ష్యంతో గురువారం రోజున జయపురం గ్రామంలో 150 పోస్ట్ కార్డులు ను మహిళలతో చేత వ్రాయించి దేశ హెూం మంత్రివర్యులు అమిత్ షా కు విజ్ఞప్తి చేస్తూ లేఖ రాయడం జరిగింది. అదేవిధంగా ఆర్డిటి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ పునరుద్దించి పేద ప్రజలను కాపాడ వలసినదిగా కేంద్రాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కరుట్లపల్లి రమణ. అక్కమ్మ, నారాయణపురం సిబిటి ముత్యాలు జయపురం సంజీవరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఎం ఆర్ పి ఎస్ జెండా ఆవిష్కరణ



యాడికి, జూలై 24 (అనంత ప్రభ)

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా ఇన్చార్జి ముమ్మిడివరపు చిన్న సుబ్బారావు మాదిగ సూచన మేరకు అనంతపురం జిల్లా మండలాల పర్యటనలో భాగంగా యాడికి మండలములోని కమలపాడు, కోనుప్పలపాడు, వేములపాడు గ్రామాల్లో గ్రామ సమీక్ష సమావేశం మరియు ఎం ఆర్ పి ఎస్ జెండా దిమ్మె ఆవిష్కరణ కార్యక్రమ%శీ% జరిగింది. ఈ సమావేశానికి సభాధ్యక్షులు ఎం.ఆర్.పి.ఎస్ మండల గౌరవ అధ్యక్షులు వెంగళ శ్రీనివాసులు మాదిగ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎం ఆర్ పి ఎస్ అనంతపురం జిల్లా అధ్యక్షులు హరిగోపాల్ మాదిగ, ఎం ఎస్ ఎఫ్ అనంతపురం జిల్లా కన్వీనర్ ఎం మంజునాథ్ మాదిగ, కమలపాడు గ్రామ సర్పంచ్ కంబగిరి స్వామి, కోనుప్పలపాడు గ్రామ సర్పంచ్ రామలక్ష్మమ్మ, విశిష్ట అతిథి టి ఆదినారాయణ మాదిగ పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు అనంతపురం జిల్లాలో ప్రతి గ్రామంలో ఎం ఆర్ పి ఎస్ కమిటీ, ఎం.ఆర్.పి.ఎస్ జెండా దిమ్మెల నిర్మించాలని, గత నెల 5వ తేదీ నుంచి జిల్లాలో గ్రామ కమిటీలు జండా దిమ్మెలు నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. మిగిలిన వాటిని ఆగస్టు 13 లోపల పూర్తి చేయాలని అదేవిధంగా ఆగస్టు 17న మంద కృష్ణ మాదిగ అనంతపురం జిల్లా పర్యటనకు వస్తున్న సందర్భంగా ఆ సభను విజయవంతం చేయడానికి ప్రతి గ్రామం నుంచి ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల ఎం.ఆర్.పి.ఎస్ అధ్యక్షులు పి బాలు, ఎం ఆర్ పి ఎస్ మండల నాయకులు జానకి రాముడు, చుట్ట నల్లప్ప, చుట్ట విజయ్, మహేంద్ర,దార్ల గణేష్, దార్ల విష్ణు, చుట్టాకర్ణ, ఎం ఎస్ పి సీనియర్ నాయకులు ఎంపీ పుల్లయ్య, జి నరసింహులు, రామాంజనేయులు, సూర్యుడు, చిన్న రాముడు, శంకర్, శేఖర్, దార్ల మహేష్, మాదపాక రవికుమార్, దార్ల వెంకటేష్, దార్ల వెంకట రమణయ్య, బాలుడు, కుల్లాయప్ప, కంబగిరి స్వామి, రాజు, ఎన్ గాంధీ తదితరులు పాల్గొన్నారు

## ఎక్సైజ్ స్టేషన్, సరిహద్దు చెక్ పోస్ట్ లు ఆకస్మిక తనిఖీ



ఉరవకొండ, జూలై 24 (అనంత ప్రభ)

ఉమ్మడి అనంతపురం జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శ్ నాగమద్దయ్య గారు ఈ రోజు ఉరవకొండ ఎక్సైజ్ స్టేషన్ ను తనిఖీ చేశారు. స్టేషన్ పరిధిలో ఎక్సైజ్ నేరాలు , నియంత్రణ ను సమీక్షించారు. నవోదయం కార్యక్రమం లో భాగంగా నాటు సారా నిర్మూలనకు ప్రత్యేకంగా చర్యలు చేపట్టి పూర్తిగా అరికట్టినందున స్టేషన్ పరిధిని నాటు సారా రహితంగా ప్రకటించడమైనది. సరిహద్దు ప్రాంతంలో పటిష్ట నిఘా ఉంచి కర్ణాటక నుంచి వచ్చే అక్రమ మద్యం పైన నిఘా ఉంచి అమ్మకాలను ను నిరోధించాలని ఉరవకొండ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రవిచంద్ర కు ఆదేశాలిచ్చారు. ఎక్కడైనా ఎం ఆర్ పి కంటే తక్కువ ధరకు మద్యం అమ్మకాలు ఉన్నాయంటే, అది నకిలీ మద్యం అవ్వచ్చు కావున అటువంటి సమాచారాన్ని టోల్ ఫ్రీ నంబర్ 14405 నకు తెలియ పర్చాలని కోరారు. ఉరవకొండ మరియు విడపనకల్లు నందు గల పలు వైన్ షాపులను తనికి చేశారు.

ఎక్సైజ్ చెక్ పోస్టుల తనిఖీ:

విడపనకల్ మండలం నందు సరిహద్దు ప్రాంతంలో ఉన్న విడపనకల్, డొనేకల్ ఎక్సైజ్ చెక్ పోస్టులను డిప్యూటీ కమిషనర్ గారు తనకి చేసి కర్ణాటక నుండి వచ్చే వాహనాలను పకడ్బందీగా తనిఖీ చేయాలని అక్

## రైతులకు పంటల బీమాపై అవగాహన కల్పించిన వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా



యాడికి, జూలై 24 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని రైతు సేవా కేంద్రంలో రైతులకు పంటల బీమా పై యాడికి మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహబూబ్ బాషా మాట్లాడుతూ భారత ప్రభుత్వం సరికొత్త పంటల బీమా పథకంగా ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన మరియు పునర్ నిర్మించిన వాతావరణ పంటల బీమా అనే రెండు పథకాలను రైతుల మేలు కోసం ప్రవేశపెట్టడం జరిగిందని, రైతులు ఈనెల 31వ తేదీ లోపు మీరు వేసిన పంటలకు పంట బీమాను తీసుకొని పంట నష్టపోయినప్పుడు ఆర్థికంగా సాయం పొందవచ్చు అని తెలిపారు. రైతుకు ప్రీమియం భారాన్ని అతి తక్కువగా నిర్ణయించడం ఈ పథకంలోని ముఖ్యమైన మార్పు. కంది పంటకు ఎకరాకు 80 రూపాయలు, జొన్న పంటకు ఎకరాకు 84 రూపాయలు, మొక్కజొన్న పంటకు ఎకరాకు 132 రూపాయలు, ఆముదం పంటకు ఎకరాకు 80 రూపాయలు, వేరుశనగ పంటకు ఎకరాకు 640 రూపాయలు, పత్తి పంటకు ఎకరాకు 1140 రూపాయలుగా ప్రభుత్వం ప్రీమియం ధరలను నిర్ణయించడం జరిగినది. రైత-ులెవ్వరు కూడా దళారులను నమ్మి మోసపోవద్దని, రైతు సేవా కేంద్రంలో సంప్రదించి మీసేవ కేంద్రాలలో గాని, కామన్ సర్వీస్ సెంటర్ లలో కానీ పంటకు భీమా చేయడానికి ప్రీమియం చెల్లించాలి. పంట బీమా చేసుకోవడానికి వెళ్లేటప్పుడు తప్పనిసరిగా రైతు సేవా కేంద్రంలో పంటవేసిన ధృవపత్రం తీసుకోవాలి ఇందు కొరకు రైతు సేవా కేంద్రంలో ఎటువంటి రుసుములు ఇవ్వవలసిన అవసరం లేదు. పంట బీమా కొరకు వెళ్లేటప్పుడు పట్టాదారు పాస్ పుస్తకం, పంట వేసిన ధ్రువపత్రం, ఆధార్, బ్యాంక్ అకౌంట్ తప్పనిసరిగా తీసుకెళ్లాలి. బీమా చెల్లించిన తర్వాత రసీదును తీసుకొని వివరాలను సరిచూసుకోవాలి. కావున రైతు సోదరులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు

## కదిరి ప్రిన్సిపల్ చంద్రమౌళి విద్యార్థుల పట్ల దురుసు ప్రవర్తన



ఉరవకొండ, జూలై 24 (అనంత ప్రభ)

కదిరి పట్టణంలో బాయ్స్ కళాశాల ప్రిన్సిపాల్ చంద్రమౌళి విద్యార్థుల పట్ల దురుసుగా ప్రవర్తించారు. ఈ సందర్భంగానాయకులు అరుణ్, గాలివీడు ఉపేంద్ర మాట్లాడుతూ బాయ్స్ జూనియర్ కళాశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులందరికీ ఇబ్బంది పెడుతూ తాను చెప్పినట్టే వినాలంటూ విద్యార్థులను వేధిస్తున్నారని ఆరోపించారు. చంద్రమౌళి ప్రవర్తన హిట్లర్ మించిపోయిందని ధ్వజ మెత్తారు. అతని మాటలు వినలేదని గురువారం రోజు 5 మంది విద్యార్థులకు టీసీ లు ఇవ్వడం జరిగింది.ఫస్ట్ ఇయర్ చదువుతున్నటువంటి విద్యార్థులకు%షెవషె% . దివాకర్.హెచ్ఇసి వెంకటేష్,భరత్ మరి ఇద్దరికీ టిసి లు ఇవ్వడం జరిగింది తల్లిదండ్రులు వచ్చి బ్రతిమలాడుకున్న పట్టించుకోకుండా ఇష్టం వచ్చినట్లు తిట్టి పంపించడం జరిగింది ఒక విద్యార్థిని కళాశాల నుంచి పంపించాలంటే రెండు మూడు సార్లు నోటీసులు ఇవ్వాలి డిసిప్లేన్ కమిటీ నోటీసులు ఇచ్చి అప్పటికి విద్యార్థులలో ప్రవర్తనలో మార్పు రాకుంటే టిసి ఇవ్వాలి అలా కాకుండా ఒక హిట్లర్ మాదిరి నియంత తత్వంతో వ్యవహరిస్తూ విద్యార్థులకు టిసి లు ఇవ్వడం జరిగింది విద్యార్థులకు చాలా ఇబ్బందికరంగా మారాడు కనుక తక్షణం చంద్రమౌళి ప్రిన్సిపల్ పై చర్యలు తీసుకోవాలని యన్ యస్ యూ ఐ డిమాండ్ చేశారు.

## నేడు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు సర్వసభ్య సమావేశం




ఆత్మకూరు, జూలై 24 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు మండల పరిషత్ అభివృద్ధి అధికారి మరియు మండల ఎంపీపీ అధ్యక్షతన 25-7-2025 ఉదయం 10 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు సర్వసభ్య సమావేశం నిర్వహిస్తారు. ఈ సమావేశానికి అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు, మరియు ప్రజాప్రతినిధులు హాజరవుతారు, అన్ని ప్రభుత్వ శాఖలపై జరుగుతున్న పనులను, జరగబోయే అభివృద్ధిని గూర్చి ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహిస్తారు.

## పసుపు రంగు హుండీ మాయం



అనంతపురం, జూలై 24 (అనంత ప్రభ)

నార్పల మండలం గూగుడు కుళ్లాయి స్వామి బ్రహ్మోత్సవాల లో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన ఒక హుండీ మాయం

గ్రామం మొత్తం గుసగుసలు

ఏటువంటి హుండీ మాయం కాలేదు అంటున్న దేవాలయ ఈఓ శోభారాణి

సీసీ కెమెరా ల పర్యవేక్షణలో హుండీ లెక్కింపు జరిగింది అంటున్న ఈఓ

సిసి ఫుటేజ్ మీడియా చూపించని ఈఓ

పొంతన లేని సమాధానలు చెప్పుతున్న అధికారి

ప్రెస్ మీట్ లో విలేకర్లు అడిగిన ప్రశ్నలకు నీళ్లు నమిలిన అధికారి

హుండీ లెక్కింపు సీసీ ఫ్టూజ్ చూపించని అధికారి

ఎలాంటి అవకతవకలు జరగలేదుంటున్నా ఈఓ

విలేకరులు ప్రశ్నల వర్షం కురిపించడంతో దేవాలయ కమిటీ తో మీడియా మీదకు దాడికి యత్నించింది

చివరకు మాయమైన హుండీ గురించి నోరు మెదపని దేవాలయ ఈఓ శోభారాణి

## ఘనంగా చౌడేశ్వరి దేవి జయంతి ఉత్సవాలు



ఉరవకొండ, జూలై 24 (అనంత ప్రభ)

ఉరవకొండ పట్టణంలో చౌడేశ్వరి దేవి జయంతి ఉత్సవాలు గురువారం ఘనంగా జరిగాయి. ఆలయ కమిటీ చైర్మన్ శరత్ ఆహ్వానం మేరకు చౌడేశ్వరి దేవి జయంతి ఉత్సవాలలో మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. జయంతి సందర్భంగా అమ్మవారి మూల విరాటకు వివిధ పుష్పాలతోను ఆభరణాలతోనూ సుందరంగా అలంకరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొత్త శరత్, వైఎస్ఆర్సిపి నాయకుడు కౌడికి ,గోవిందు, ఓబన్న, తిప్పయ్య వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు, బెంచ్ ఏర్పాటులో చర్యలు తీసుకోండి




ఉరవకొండ, జూలై 24 (అనంత ప్రభ)

కర్నూలులో హైకోర్టు, బెంచ్ ఏర్పాటు లో ఆల్ ఇండియా న్యాయవాద సంఘం, దాని అనుబంధ సంఘాలు ముఖ్య సమావేశంలో చర్యలు చేపట్టాలని సీనియర్ న్యాయవాది జీవీ కృష్ణమూర్తి ఆ సంఘం నేతలను డిమాండ్ చేశారు

శ్రీ బాగ్ ఒప్పందంలో భాగంగా రాయలసీమ కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేయాల్సి ఉంది. కూటమి ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టే విధంగా న్యాయవాద సంఘాలు ప్రభుత్వాలపై ఒత్తిడి తేవాలని లాయర్ కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. కర్నూలు జిల్లా బార్ అసోసియేషన్ సంఘ నేతలు ఈనెల 20వ తేదీన జరిగే సమావేశంలో తదుపరి కార్యాచరణ, ప్రభుత్వంపై పూర్తి తెచ్చే విధంగా చర్యలు చేపట్టాలని అందుకు అవసరమైతే న్యాయపోరాటానికి శ్రీకారం చుట్టాలని లాయర్ జీవీ కృష్ణమూర్తి డిమాండ్ చేశారు.



శింగనమల, జూలై 24 (అనంత ప్రభ)

సినీహీరో శ్రీకాంత్ తన కుటుంబంతో కలిసి మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు శ్రీ ఎం.ఎస్.రాజు గారిని అనంతపురంలోని తమ నివాసంలో గురువారం ఉదయం మర్యాదపూర్వకంగా కలిశారు. శ్రీకాంత్ దంపతులకు ఎం.ఎస్.రాజు కుటుంబం ఘన స్వాగతం పలికింది. వ్యక్తిగత విషయాల మీద ఎం.ఎస్.రాజు గారు శ్రీకాంత్ చర్చించారు. అనంతరం హీరో శ్రీకాంత్ సతీమణి ఊహకు ఎం.ఎస్.రాజు గారి సతీమణి ఉమాదేవిగారు చీర,సారె పెట్టి గౌరవించారు. హీరో శ్రీకాంత్ కు ఎం.ఎస్.రాజు గారు శాలువా కప్పి సత్కరించారు. ఎం.ఎస్.రాజు గారి కుటుంబ సభ్యులతో హీరో శ్రీకాంత్ ఫోటోలు దిగారు.